వైయస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 15 ఏప్రిల్ 2023

## అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు

### - మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి



**రాయచోటి, ఏప్రిల్ 14ప్రభాతవార్త:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళలు అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. భారతరత్న రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేవ సమగ్రతకు సమ సమాజ స్థాపనకు ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, బోనమల ఖాదరవల్లి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసే మాసం రంజాన్

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**చిన్నమండెం, ఏప్రిల్ 14ప్రభాతవార్త:**

ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసే మాసం రంజాన్ అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండల కేంద్రంలోని జామియా మసీదులో వైఎస్సార్ సిపి నాయకుడు షేక్ సాదిక్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందుకు జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథ్‌రెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలోదైవ చింతనతో పాటు నియమబద్ధ జీవితం గడపడం వల్ల క్రమశిక్షణ, సానుభూతి, ఓర్పు, సేవాభావం వంటి సద్గుణాలు అలవడుతాయని, ఎలాంటి సమస్యలైనా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఏజాజ్ అలీఖాన్, సర్పంచ్ నజీర్ షారుల్లా, గౌస్‌సాబ్, బురాన్ ఖాన్, జహీర్ ఖాన్, యేహియా ఖాన్, దౌలత్, సైబకా తుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

# యావత్తు ప్రపంచానికి ఆదర్శప్రాయం

### ఘనంగా నివాళులు అర్పించిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబు





**కడప, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని, రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నవభారత నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయడం జరుగుతొందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె.సురేష్ బాబు లు సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి..రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె.సురేష్ బాబు చేతుల మీదుగా నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె.సురేష్ బాబుల తోపాటు.. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జడ్పిటీసీ నరేం రామాంజుల రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మన్ పులి సునీల్ కుమార్, వైకాపా సీనియర్ నాయకులు అఫ్జల్ ఖాన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో జీవిస్తున్నారంటే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వల్లనేనని అన్నారు. దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఆయన యావత్తు ప్రపంచానికే ఆదర్శప్రాయామని అన్నారు. నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు.. నిదర్శనం అన్నారు. ఆయన మేధా నిరతికి.. రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న మహనీయల గురించి ఎన్ని రోజులు ప్రశంశించుకున్నా తరగనిది.. డా.బి.ఆర్.అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అన్నారు. ప్రతి పౌరుడు.. దేశం పట్ల వారి బాధ్యతలను ఎప్పుడూ కూడా మరువరాదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన అపార మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. తన మేధస్సుతో భారత జాతి నిర్మాణానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత మూర్తి అన్నారు. వివిధ హోదాల్లో ఎన్నో సేవలు అందించారని ఆయన యావత్ ప్రపంచానికి స్ఫూర్తి దాయకం అన్నారు. నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయడం జరిగిందని అదేవిధంగా తన తనాయుడైన ప్రస్తుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా పేద బడుగుబాలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఒక టైం టేబుల్ పెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కడప నగర మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ.. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్. అంబెడ్కర్ అని, నవభారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. వివిధ హోదాల్లో ఎన్నో సేవలు అందించిన ఆయన సేవలు.. యావత్ ప్రపంచానికి స్ఫూర్తి దాయకం అని.. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. తన మేధస్సుతో భారత జాతి నిర్మాణానికి మార్గదర్శనం చేసిన మహనీయుడని అన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత మూర్తి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం లో పేదలకు వ్యవసాయానికి భూములను ఉచితం గా అందించడం జరిగిందని అదేవిధంగా తన తనయుడైన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా పేద ప్రజల కోరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేయడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ, బి.సి. మైనారిటీ సంఘాల నాయకులు, నాయకురాళ్ళు, వైకాపా నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, సుబాన్ భాష, బంగారు నాగయ్య యాదవ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రాజ్యంగ సృష్టికర్త

## డాక్టర్ బాబా సాహెబ్ అందేద్కర్ 132వ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కలెక్టర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే





**రాయచోటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

అట్టడుగు వర్గాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ అన్నారు. శుక్రవారం భారతరత్న, భారత రాజ్యాంగ సృష్టికర్త డా.బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవం పురస్కరించుకొని రాయచోటి నగరంలోని మాండవ్య నది హై లెవెల్ బ్రిడ్జి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్, ప్రభుత్వ విప్ మరియు రాయచోటి ఎమెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిసిఆర్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన వేడుకలను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మరియు రాయచోటి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మరియు అసెంబ్లీ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకువెళ్ళాలని, ఆయన మార్గం అందరికీ అనుసరణీయమని అన్నారు. ప్రపంచం లోని ఎన్నో దేశాలు ఆయన రాసిన రాజ్యాంగం యొక్క విలువల ఆధారంగా స్వాతంత్రాన్ని పొందగాలిగాయన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం బద్ధంగా నిలబడటానికి ప్రధాన కారణం ఆయన రాసిన రాజ్యాంగమే అని, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికి నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. దేశ భవిష్యత్ అవసరాలను ముందే ఊహించి, వాటి పరిష్కార మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడని కొనియాడారు. సమాజంలోని ప్రతిఒక్కరూ స్వతంత్రంగా ఆలోచించాలని, స్వతంత్రంగా ఉండాలని అంబేద్కర్ సూచించారన్నారు. ప్రపంచ పటంలో మన భారత దేశానికి ప్రత్యేకత ఉండాలంటే ఆయన మార్గాన్ని అందరూ అనుసరించాలన్నారు. భారత దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం అవిరళ కృషి చేసిన బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశలో పయనించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పేదలు, బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అందరి సహకారంతో ఆదర్శ జిల్లాగా మారుస్తామన్నారు.జిల్లా కేంద్రం నడిబొడ్డున ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు కావడం ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటి మునిసిపల్ ఛైర్మన్ ఫయాజ్ భాష, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి జాకీర్ హుస్సేన్, జిల్లాలోని వివిధ దళిత సంఘ నాయకులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు నెరవేరుద్దాం

### - జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు



**రాయచోటి, ఏప్రిల్ 14ప్రభాతవార్త:**

దేశ ప్రజలు ఉద్యోగులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుదామని అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్. గంగాదర్‌రావు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఎసీ ్ప మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, రాబోయే తరాలకు కూడా మార్గదర్శకమని , దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. అంటరాని తనం అస్పృశ్యత సామాజిక అసమానతలు మహోన్నత వ్యక్తిగా డాక్టర్ అంబేద్కర్‌ను అభివర్ణించారు. రాజ్యాంగం ద్వారా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు దేశాన్ని దేశ్కుడిగా చరిత్రలో నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలు స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదామని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు స్మగ్లర్లు అరెస్ట్

### - 23 ఎర్రచందనం దుంగలు, 2 కార్లు, 2 సెల్‌ఫోన్లు, 2 గొడ్డెళ్లు స్వాధీనం

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అన్బురాజన్





**కడప క్రైం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 23 ఎర్రచందనం దుంగలు, 2 కార్లు, 2 సెల్‌ఫోన్లు, 2 గొడ్డెళ్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. శుక్రవారం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పెండ్లిమర్రి పోలీసు స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి ఐదుగురు స్మగ్లర్లు దాడికి యత్నించడం జరిగతిందన్నారు. ఈ మేరకు చాకచక్యంగా పోలీసులు వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. గత మూడేళ్లలో పోలీసుల కళ్లు గప్పి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న గ్యాంగ్‌లోని ప్రధాన స్మగ్లర్ గుమ్మల వెంకటేష్‌తో పాటు ఇతర స్మగర్లు పునగాని దినేష్, గుమ్మళ్ల సాయి, చుక్కా రాజశేఖర్, గుమ్మళ్ల రమణయ్యలను అరెస్టు చేశామన్నారు. అరెస్టైన స్మగర్లకు పలువురు అంతర్జాతీయ స్మగ్లర్లతో సంబంధాలున్నట్లు విచారణలో వెల్లడైందని ఎస్పీ సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, టాస్క్‌ఫోర్స్ సీఐ అశోక్‌రెడ్డి, ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు, పెండ్లిమర్రి ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. అలాగే స్మగ్లర్లను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన వారికి నగదు రివార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.

## వివేకా హత్యకేసులో ఉదయ్‌కుమార్‌రెడ్డి అరెస్టు

- కడపకు తరలించిన సీబీఐ అధికారులు
- గతంలో ఎంపీ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
- మరో 15మందికి త్వరలో నోటీసులు ఇచ్చే అవకాశం
- కేసులో మళ్లీ దూకుడు పెంచిన సీబీఐ



**పులివెందుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి మరోసారి దూకుడు పెంచారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రకాష్‌రెడ్డి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మామకు చెందిన దినేష్‌నర్సింగ్ హోం నందు చాలా ఏళ్లుగా పనిచేస్తూ వారి కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీ అయిన తరువాత ప్రకాష్‌రెడ్డి కొడుకు అయిన ఉదయ్‌కుమార్‌రెడ్డి కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నారు. వివేకా హత్య జరిగిన రోజు ఉదయ్‌కుమార్‌రెడ్డికి కూడా ఎక్కువ ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు, హత్య సంఘటనలో ఆధారాలను తుడిచిన విషయంలో పాత్ర ఉందని సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో పలుమార్లు ఇప్పటికే విచారించారు. ఈ మధ్యకాలంలోనే సీబీఐ విచారణను ఏప్రిల్ చివరికల్లా పూర్తి చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సూచించడంతో సీబీఐ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. దీంతో పులివెందుల నియోజకవర్గంతోపాటు కడప జిల్లా వ్యాప్తంగా ఉదయ్‌కుమార్‌రెడ్డి అరెస్టు వ్యవహారం కలవరం రేపుతోంది. వివేకా హత్యకేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చినట్లు, త్వరలో విచారణను బయటపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచారణాధికా రులను మార్చిన తరువాత మొట్టమొదటిసారిగా సీబీఐ పులివెందులకు వచ్చి ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీంకోర్టు ఇచ్చిన గడువులోపు ఈ కేసును పూర్తి చేస్తారని తెలుస్తోంది. అలాగే త్వరలో 15మందికి పైగా సీబీఐ నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదు

### మాజీ మంత్రి డి.ఎల్. రవీంద్రారెడ్డి



**ఖాజీపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన వర్గా ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖాజీపేటట మండల కేంద్రమైన స్థానిక అంబేద్కర సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి డి.ఎల్. రవీంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం నడవలేదని భారతి రాజ్యాంగం నడుస్తున్నదని గతంలో ప్రశాంత్ కిషోర్ సలహాతో కోడి కత్తి కేసు, వివేకానందరెడ్డి మర్డర్ కేసులతో ప్రజల్లో సానుభూమి సంపాదించుకొని జగన్ ముఖ్యమంత్రి పదవి పొందారని ఇప్పుడు మరలా ప్రశాంత్ కిషోర్ సలహా మేరకు వై.ఎస్. కుటుంబంలోని తన తల్లిని చెల్లిలని కూడా అధికారం కోసం చంపడానికి వెనుకాడడని డి.ఎల్ అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మైదుకూరులో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదన్నారు. తెలుగుదేశం కాని ఇటు జనసేన గాని గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని డి.ఎల్. అన్నారు. కార్యక్రమంలో డిటి మురళీ మోహన్ రెడ్డి, న్యాయవాది పి.వి. నారాయణ రెడ్డి, డి.ఎల్. అనుచరులు పాల్గొన్నారు.

## స్కౌట్ విద్యార్థులు సేవాభావం అలవరుచుకోవాలి

### - విద్యార్థుల శారీరక దృఢత్వానికి స్కౌట్ తోడ్పడుతుంది

### - జేడీ మార్తాల వెంకట కృష్ణారెడ్డి



**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ పెంపొందుతుందని ఆదర్శ పాఠశాలల జాయింట్ డైరెక్టర్ మార్తాల వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కడప నగరం శంకరాపురంలోని స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు స్కౌట్ యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ విద్యార్థులందరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలన్నారు. స్కౌటిజం నిజ జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్ ద్వారా ప్రథమ చికిత్స, దిక్సూచి, పఠనా నైపుణ్యం, హస్తకళలు, ఆరోగ్య విద్య, సాహస క్రీడలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలల్లో శిక్షణ పొందడం జరుగుతుందన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల వల్ల విద్యార్థుల్లో మానవీయత, భావవ్యక్తీకరణ, వ్యక్తిగత వికాసం, ఆత్మస్థైర్యం, ఆధ్యాత్మిక చింతన, దేశభక్తి ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనే ధైర్యం వంటి లక్షణాలు అలవడతాయన్నారు. స్కౌట్ సర్టిఫికెట్ కల వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ అభివృద్ధికి అన్ని విధాలా తన తోడ్పాటు అందిస్తామన్నారు. అనంతరం ఉమ్మడి కడప జిల్లాలో 17 ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు సమగ్ర శిక్ష ద్వారా మంజూరైన స్కౌట్ అండ్ గైడ్స్ యూనిఫాంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు క్యాంప్ సర్టిఫికెట్లను మంజూరు చేశారు.

## సింగిల్ విండో అధ్యక్ష పదవికి పోలిరెడ్డి సుబ్బారెడ్డి రాజీనామా

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న పోలిరెడ్డి సుబ్బారెడ్డి శుక్రవారం తన పదవికి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని డీసీఈవోకు సమర్పించినట్లు ఆయన తెలిపారు. 2005 నుంచి 2023 వరకు మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్‌గా కొనసాగారని రైతులకు ఎంతో సేవలు అందించారని ఆయన అన్నారు. 2005 నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడంతో నేను కొనసాగానని ప్రస్తుతం ఈ పదవి ఉంచి తప్పుకున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్ ఘాతకానికి గురై నలుగురు మృతి

### పలువురికి తీవ్రగాయాలు

### గాయపడిన వారిని పరామర్శించిన పలువురు నాయకులు



**పెద్దతిప్ప సముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

బంధుమిత్రుతో సుఖ సంతోషాలతో ఓ శుభకార్యం జరుగుతున్న తరుణంలో శుభకార్యానికి వచ్చిన వారు ఒక్కసారిగా దు:ఖసాగరంలో మునిగిపోయారు. విద్యుత్ ఘాతకానికి నలుగురు చనిపోగా పలువురు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రులలకు తరలించారు. ఈ విషాద సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని సంపతి కోట గ్రామ పంచాయతీకి చెందిన కానుకమాకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పీటియం మండలంలోని కానుక మాకులపల్లె గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన బంధువులు కార్యక్రమం అనంతరం అక్కడికి చేరిన బంధువులంతా సంతోషంతో కలసి భోజనం తినడానికి సిద్దంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా గాలి జోరుగా విచడంతో ఇంటి ముందు ఏర్పాటటు చేసిన షేమియా షెడ్ పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ ప్రవహించడంతో ప్రమాదం ప్రవహించి పలువురు మృతి చెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారిలలో బి. కొత్తకోట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ (70), విజయ ప్రశాంత్ (25) ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. వడిగల వారి పల్లెకు చెందిన లక్ష్మణ (53), బి. కొత్తకోటలో ప్రియా మ్యూజికల్స్ షాప్ యజమానిని బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు, శాంతి కుమారి (38) పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నాటక బట్లపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స పోందుతూ మృతి చెందింది. ఈ సంఘటనా స్థలానికి డిఎస్పీ కేశప్ప చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. మధు రామ చంద్రుడు తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో గాయపడ్డ వారికి పరామర్శించిన ప్రజా ప్రతినిధులు. పిటీఎం మండలంలోని కానుమాకలపల్లి గ్రామంలో శుక్రవారం విద్యుత్ ప్రమాదానికి గురై గాయపడ్డ విషయాన్ని గ్రహించిన నాయకులు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో తంబళ్లపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాషా. ఆర్టీవో మురళి రాజంపేట టిడిపి ఇన్చార్జ గంట నరహరి దోమలపాటి రమేష్ తదితర నాయకులు సందర్శించి ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించారు.

## భావితరాలకు ఆదర్శం అంబేద్కర్

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడుగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలించడం కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని సామాజిక స్పృహ కలిగి వ్యవస్థల మానవుల హక్కులు విధానాలను పొందుపరుస్తూ రాజ్యాంగాన్ని రచించారని ఆయన కొనియాడారు అంత గొప్ప వ్యక్తి అంబేద్కర్ జయంతిని జరుపుకుంటూ స్మరించుకోవడం సంతోషకరమన్నారు భావితరాలు అంబే ద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రొద్దుటూరులో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం గతంలో స్థలం కేటాయిం చామని తిరిగి అధికారంలోకి వస్తే స్థలాన్ని పరిశీలించి భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య చంద్రబాబు డేనియల్ మాకం అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త



రాజ్యాంగ సృష్టికర్త సామాజిక సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో మైనార్టీ కౌన్సిలర్లు శుక్రవారం మైదుకూరు రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కు ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ వైయస్ మహమూద్ గౌస్ 19వ వార్డు కౌన్సిలర్ షేక్ మునీర్ రాజుపాలెం మండల నాయకులు వెల్లాల భాస్కర్ షేక్ నిజాం పాల్గొన్నారు.

## అతి వేగం ప్రమాదకరం

### – మద్యం సేవించి వాహనాలు నడపరాదు..

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



యువత, విద్యార్థులు మోటారు వాహనాలు అతివేగంగా నడపరాదు. అలా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ప్రముఖ సంఘ సేవకులు ముస్లిం మైనార్టీ నాయకులు వి.ఎస్.రహ్మతుల్లా అన్నారు. శుక్రవారం కోఆపరేటీవ్ కాలనీలో ఉన్న బిలాల్ మజీద్ వద్ద యువతకు ట్రాఫిక్ నియమ నిబంధనల కరపత్రాలు పంపిణీ చేశారు. రాయల్ రషీద్ సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ రాయల్ కరీముల్లా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో విశేషమని మనిషి జీవిత జన్మ ఎంతో విలువైందని కావునా వాహనాలు అతి వేగంగా నడిపి మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకర మన్నారు. కార్యక్రమంలో షఫీవుల్లాఖాన్, జహీర్‌ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరాయి దేశ పాలన మాకొద్దు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



పరాయి దేశ పాలన మాకొద్దని భారత ప్రజలకు స్వతంత్రంగా పరిపా లించే హక్కు కావాలని అని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సమరయోధుడు డా.బీఆర్ అంబేద్కర్ అని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. 132వ జయంతిని పురస్కరించుకొని ఆర్టీసీ బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉమెన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కొప్పర్తి వెంకటరమణ, లోక్ జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పెద్దివీటి నాగమునయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జెల్ల వెంకటనాథ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

దువ్వూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



స్థానిక తెలుగు గంగ బంగ్లాలోని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు గంగ బంగ్లాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం రూపొందించిన సృష్టికర్త అని, ఆయన రాజ్యాంగంలో అన్ని కులాలు, మతాల వారికి కల్పించిన హక్కులను వివరించారు. ఆయన ఆశయ సాదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బహుజన సమాజ్ పార్టీ జయరాం, వారి అనుచరులు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరికృష్ణ, రాజగోపాల్, అజయ్‌బాబు, రంగనాథ్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

## ప్రభుత్వ స్థలాల్లో వస్త్ర దుకాణాలు తొలగించండి

### – టీడీపీ నాయకులు నాగమునిరెడ్డి

సిద్దవటం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పరపల్లె గ్రామ పంచాయతీలో కడప–చెన్నై జాతీయ రహదారికి ఇరువైపులా అక్రమంగా వెలసిన వస్త్ర దుకాణాలు తొలగించకపోతే ఆందోళన చేస్తామని టీడీపీ నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 936/ఎలో రెండు ఎకరాలు ప్రభుత్వ భూమిలో అక్రమంగా వస్త్ర దుకాణాలు నిర్మాణం చేపట్టారు. ఉప్పరపల్లెలో వెలసిన వస్త్ర దుకాణాలు కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలపై టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇలాంటి భవనాలు ఎన్నో వెలిశాయన్నారు. అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్సులు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపోంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని టీడీపీ నాయకులు నాగమునిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి అండ్లూరి నాగమునిరెడ్డితో పాటు పొట్ట శివ, చలపాటి చంద్ర, జింకా, శివ, తదితరులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సిద్దవటం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి అసెంబ్లీ అభ్యర్థి బత్యాల చెంగలరాయుడు ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం సిద్దవటం మండలం తెదేపా ఆధ్వర్యంలో మాధవరంలోని డా.వీరభద్రయ్య కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, రాజంపేట అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు, సుధా మురళీ, కృష్ణ యాదవ్, ఆడిటర్ శివానంద పాల్గొన్నారు.

## గుర్రంకొండలో అంబేద్కర్ జయంతి

గుర్రంకొండ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



స్థానిక బస్టాండ్‌లో శుక్రవారం అంబేద్కర్ జయంతిని మండల తెలుగు దేశం నాయకులు ఘనంగా నిర్వహిం చారు. భారత రాజ్యాంగ సృష్టికర్త, బడు గు బలహీన వర్గాల బహుముఖ వికాసా నికి బాటలు వేసిన మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల తెలుగేదేశంపార్టీ అధ్యక్షులు నాయి ని జగదీష్‌కుమార్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యస్. మురళీకృష్ణ, ధద్దాల హరిప్రసాద్ నాయుడు, నాయకులు అనిల్‌కుమార్, సుంకర శుకర్, నెరుసుపల్లి బయ్యారెడ్డి, చెర్లోపల్లె నాయకులు చలమారెడ్డి, మహాత్మారెడ్డి, విజయ్‌కుమార్, చలపతి, ఏజాజ్‌అహ్మద్, ఎల్లుట్ల ఉప సర్పంచ్ శ్రీనివాసులు, రఘు పాల్గొన్నారు.

## మళ్ళీ జగనన్ననే సిఎంని చేద్దాం

### సర్పంచ్ పెద్ద మస్తాన్‌రెడ్డి

గుర్రంకొండ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



2024లో జరగబోయే ఎన్నికలలో మళ్ళీ జగనన్ననే సిఎంని చేద్దామని మర్రిమాకులపల్లి సర్పంచ్ పెద్దమస్తాన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మర్రిమాకులపల్లి, శింగంవారిపల్లిలలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పెద్దమస్తాన్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్బంగా సర్పంచ్ పెద్ద మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రీ చేయని, చేయలేని సంక్షేమ పధకాలను మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నందున తిరిగీ అధికారం లోకి తేవాలని అన్నారు.కార్యక్రమంలో నాయకులు చంద్రారెడ్డి, చిన్నమస్తాన్‌రెడ్డి, సాంబశివ, రామమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగేంద్రనాయక్, నాగేశ్వరనాయక్, వాలం టీర్ వెంకటరెడ్డి, నాగరాజ, యశ్వి కుమార్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆంజినేయులు పాల్గొన్నారు.

## టిడిపి బిసిసెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

ప్రొద్దుటూరు 14, ప్రభాతవార్త



టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ఆధ్వర్యం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు భారత రాజ్యాంగ నిర్మాతగా తొలి న్యాయశాఖ మంత్రిగా అంటరానితనాన్ని నిర్మూలనకు కృషి చేసిన మహనుభావుడని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి దేవాంగ సాధికారిక సమితి కడప పార్లమెంట్ కన్వీనర్ అంపావతిన నాగ సుబ్బరాయుడు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోమేదికం సుదర్శన్ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జి వెంకట సుబ్బయ్య నందమూరి అభిమానులు మహేష్‌బాబు గంగుల చైతన్య కృష్ణారెడ్డి సీజర్ రమణ పాల్గొన్నారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కార్

పెద్దమండ్యం ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్‌బిఆర్ అంబేద్కార్ అని వారి ఆశయాలను అమలుచేయడంలో వైసీపి ప్రభుత్వం విఫలంఅయ్యిందని తెలుగు దేశం మండల అధ్యక్ష్యుడు జిట్టా వెంకటరమణ అన్నారు.శుక్రవారం పెద్ద మండ్యంలో అంబేద్కార్ జయంతి సందర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కార్ స్పూర్తి భారతరాజ్యాంగం భావితరాలకు ఆదర్శం అన్నారు. దళిత కుటుంబంలో పుట్టినమహామేదావిఅని భిన్నత్వంలో ఏకత్వంను సాధించడం ఆయనగొప్పతనం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌నటరాజ్, మయూ చిన్నరెడ్డి బాషా, మైసూర్ శ్రీనివాసులు, రమణ, విశ్వనాథ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేసిన మహనీయుడు అంబేద్కర్

పెద్దమండ్యం ఏప్రిల్ 14 ప్రభాతవార్త



రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కార్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి డిటి వెంకటేష్ నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయనాశయాలను కాపాడటం, ఆయన మార్గాలో నడవడం ఆయన విధివిదానాలు దేశానికే ఆదర్శం అన్నారు. పెద్దమండ్యం సచివాలయంలో సర్పంచ్ బాషా, సిగొల్లలపల్లెలో విశ్వనాథ, చంద్రా, ఎంపిడివో ఆఫీస్‌లో సీనియర్ అసి స్టెంట్ నాగేంద్రవరప్రసాద్, అన్ని మండల సచివాలయాల్లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

## బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచార భేరి

మదనపల్లె, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపైన సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం రాజకీయ ప్రచార బేరీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆర్టీసి బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు క్రిష్ణప్ప, శర్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ ప్రజల ప్రయోజనాలను కార్పోరేట్ సంస్థలకు తాకట్టుపెట్టి సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మురళి, ప్రభాకర్‌రెడ్డి, సూరి, ఓబులేసు, అనుసూయ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎంపి అభ్యర్థి గంటానరహరి

మదనపల్లె, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



రంజాన్ ఉపవాసదీక్షలో భాగంగా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇచ్చిన ఇఫ్తార్ విందులో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్థి గంటా నరహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, రాందాస్‌చౌదరి, పార్టీ కార్యకర్తలు, నాయకులు ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.ఎ. మస్తాన్, పఠాన్‌ఖాదర్ ఖాన్, లతీఫ్ పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

కలికిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



కలికిరి మండలంలో అంబేద్కర్ జయం తి వేడుకలు అంబేద్కర్ యూనియన్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వాసుపత్రి సమీపాన ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు, మండల ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రవీంద్ర, అంబేద్కర సంఘం గౌరవ అధ్యక్షులు గుండ్లూరు జయ రామ్, సీనియర్ నాయ కులు అగస్తీశ్వర్, సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్య దర్శి ఎం.ఐ.హనీఫ్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాసవర్మ, మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా హాజరత్, బిసిసంఘం నాయకులు బి.జనార్ధన్ గౌడ్, నాయకులు ఎన్.టి.రమణ, కలికిరి మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, వేణుగోపాల్, చెన్నయ్య, మహిళా నాయకురాలు రోజారాణి, రాంబాబు, సిద్దయ్య, శేషాద్రి, వెంకటనాగులు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చింతపర్తి జయరామ్, మండల టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు అశోక్‌కుమార్. కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాఫ్‌కుమార్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే, ఆర్డీఓ, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు

మదనపల్లె, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందరికి ఆదర్శ ప్రాయుడని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్ బాషా, ఆర్డీఓ ఎంఎస్.మురళి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శుక్రవారం డాక్టర్‌ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసి బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్ జింకా చలపతి, కమీషనర్ ప్రమీళ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గొళ్ళపల్లె, కాలనీగేటు, గాంధీపురం, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాసంఘాల నాయకులు, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, కౌన్సిలర్లు, ప్రసాద్, భానుప్రకాష్, నాయకులు శ్రీచందు, సిఐ నరసింహులు పాల్గొన్నారు. పట్టణంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో, సిపిఐ, సిపిఎం, విఆర్‌పిఎస్, విఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు పులిమోహన్ ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో, జీఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాలలో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. కురవంకలో సర్పంచ్ పసుపులేటి చలపతి అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండ్‌ంట్ పద్మాంజలి, ఆర్ఎంఓ దివాకర్, పాల్ రవికుమార్‌లు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## పెండింగ్ పనుల పూర్తికి చర్యలు

### ప్రజారోగ్యశాఖ ఎస్ఈ శ్రీనాధ్‌రెడ్డి

మదనపల్లె, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మదనపల్లెలో శుక్రవారం ప్రజారోగ్య శాఖ ఎస్ఈ శ్రీనాథ్‌రెడ్డి ఆశాఖ అధికారులతో కలసి తాగునీటి పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణ దశలో ఉన్న తాగునీటి పథకాలు, అసంపూర్తిగా ఆగిన తాగునీటి, తాగునీటి శుద్దిప్లాంటు, వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమృత్– 2లో రూ.17కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మదనపల్లె సమీపంలోని గుట్టకింద పల్లె, చిప్పిలి వద్ద నిర్మించిన సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులు, నీటిశుద్ది ప్లాంట్లు పరిశీలించారు. మెకానికల్, ఎలక్ట్రికల్ విద్యుత్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వేంపల్లి తాగునీటి పథకం నుంచి పట్టణానికి సరఫరా అవుతున్న పైపులైన్లు తుప్పుపట్టి లీకేజి అవుతున్నాయని డిఈ, ఈఈలు ఎస్ఈ దృష్టికి తెచ్చారు. అమృత్‌లో మంజూరైన నిధులతో పనులు చేపట్టేందుకు ప్రతి పాదనలు సిద్దం చేయాలన్నారు. బైపాస్‌రోడ్డులో అసంపూర్తిగా ఆగిన మురుగు నీటి శుద్దిప్లాంట్లును పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంకు చేరుకొని చైర్‌పర్సన్ మనూజా, కమీషన్ ప్రమీలతో సమావేశం అయ్యారు. పురోగతిలోని పెండింగ్ పనులను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక నిధులతో నూతనంగా నిర్మించనున్న మున్సిపల్ కార్యాలయ పనులపై ఆరా తీశారు. నిధులు విడుదల, బిల్లులు చెల్లింపు ఏప స్థాయిలో ఉన్నాయని అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో ఈఈ చెన్నకేశవరెడ్డి, డీఈ సతీష్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ డిఈ బండపల్లి శిరీష, ఏఈ స్నేహప్రియ పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఛీఫ్ మేనేజర్ రమణ గుండె పోటుతో మృతి

మదనపల్లె, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఛీఫ్ మేనేజర్ జీవి.రమణ గురువారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. చెన్నైలో ఆయన విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడు గతంలో మదనపల్లె, అంగళ్ళు ఎస్‌బిఐ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేశారు. నాట్యకళాకారునిగా, అయ్యప్పభక్తునిగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు. బిటి కళాశాల పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్దికి ఎంతో కృషి చేశాడు. ఆయన మృతి పట్ల పట్టణంలోని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## విప్రో ఉద్యోగాలకు 46మంది ఎంపిక

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



విప్రో సంస్థ నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ లర్నింగ్ ప్రోగ్రాంలో 46మంది జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్బంగా కరస్పాండెంట్ ఆర్.గురు ప్రసాద్ మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొనగా వీరిలో ప్రతిభ చూపిన 46మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వీరికి రెండ నుంచి మూడులక్షలు వేతనం ఇస్తూ బోనస్‌గా రూ.75వేలు అందజేస్తా రన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ అభినందించారు.

## అంబేద్కర్ జయంతికి రక్తదాన శిబిరం

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతిని పురష్కరించుకొని స్కౌట్‌అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తధాన శిబిరం నిర్వహించారు. స్కౌట్‌అండ్‌గైడ్స్ ఆజాద్ చంద్రశేఖర్ బాలబటుల సంఘం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని డివైఈఓ క్రిష్ణప్ప, డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ కేశవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో 38మంది రక్త దానం చేయడం జరిగింది. రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయస్థితిలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రక్తనిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ అమరావతి, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, వివిధశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కురబలకోట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయాల్లో చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెట్టు దళితవాడలో నూతనంగా ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపిపి, బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మట్లివారి పల్లెలో సర్పంచ్ సోమిరెడ్డి, ముదివేడులో సర్పంచ్, అంగళ్ళులో సర్పంచ్ విశ్వనాథ్‌రెడ్డి, గ్రామ సెక్రటరీలు రామప్ప, ఎంజిటి ప్రసాద్, శేషగిరిరావులు పాల్గొన్నారు. అంగళ్ళులోని టిడిపి కార్యాలయంలో బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.

## అంబేద్కర్ రచనలే సమాజానికి సోపానాలు

కురబలకోట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ రచించిన రచలనే సమాజానికి సోపానాలని మిట్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. మిట్స్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సామాజిక దేశ పురోగఅభివృద్దికి మార్గదర్శనం చేసిన మహనీయులని ఆయన కొనియాడారు. ఆయన రచనలే దేశానికి దిక్సూచిగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాదిపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో గ్రామసభ

కలికిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా గ్రామసభలు నిర్వహించారు. కార్యాల యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మౌళిక వసతులను గుర్తించారు. క్షయ వ్యాధి నిర్మూళన పంచాయతీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు సిద్దం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తిమ్మారెడ్డి, సచివాలయ సిబ్బంది, వార్డుమెంబర్లు, పీల్డ్ అసిస్టెంటు గిరిబాబులు పాల్గొన్నారు.

## ఇదేమి ఖర్మకు భారీ స్పందన

రామసముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మండలంలో చేపట్టిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రాగిమాకులపల్లె, కొత్తూరు గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామానికి సిసిరోడ్లు లేకపోవడంతో వర్షం పడితే గ్రామ వీధులలో రాకపోకలు కష్టంగా ఉన్నట్లు వాపోయారు. పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ గత ఏడాదిగా తమకు జీతాలు రాలేదని, పై అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ సీతప్ప, చంద్రప్ప పాల్గొన్నారు.

## 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు

పీలేరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః



భారతదేశంలో అగ్నిమాపక వారోత్స వాలను ప్రతి ఏడాది ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ, 1944 సంవత్సరంలో ముంబా యి ఓడరేవులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 231 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 476 మంది క్షతగాత్రులైనారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక వారోత్స వాలను జరుపుకుంటున్నాం. వారి స్మారక దినం పాటిస్తూ దీనికి సంబంధించిన కరపత్రాలను గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో దుర్గాగ్యాస్ ఏజెన్సీ అధినేత అమరేంద్రనాయక్, అగ్నిమాపక అధికారి సుబ్బరాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

కలకడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః



కలకడ మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ ఎంపీడీఓ సీహెచ్ నారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే ఎన్నో అవమానాలు భరించి ధైర్యంగా ఎంతో ఉన్నత చదువులను ఉన్నత స్థానాలను సాధించి దాదాపు 8బాషలను నేర్చుకుని ఆబాషల నైపుణ్యంతో కులమత విభేదాలు లేకుండా మానవజాతికి రక్షణ కల్పిస్తూ భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం కషి చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచి ప్యారిజాన్ అలీఖాన్, మాజీ సర్పంచి జిలాని సె క్రటరీ నందిని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ అంబేద్కర్ : సిఐ

పీలేరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః



న్యాయకోవిదుడు, విశిష్టమైన చరిత్రకారుడు, ఆర్థిక శాస్త్రవేత్త , అద్భుతమైన రచయిత తిరుగులేని ఉద్యమకారుడు ప్రజలను కట్టి పడేయగల వక్త ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, మానవతావాది, స్వేచ్ఛా సమానత్వ స్థాపన కోసం తపన పద్ద, సామాజిక విప్లవకారుడు స్వాతంత్ర్య భారత తొలి న్యాయ శాఖ మంత్రి రాజనీతిజ్ఞులు బోధిసత్వ, మహిళలు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలిపిన పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై నరసింహులు, విజయ్, మణి, రమేష్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ప్రజాసంఘాలు నివాళి

పీలేరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ అంబే ద్కర్ 132వ జయంతిని చిత్తూరు మార్గంలోని స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల హెచ్ఎం శ్రీలత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ అంబేద్కర్ స్పూర్తిగా తీసుకుని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎన్ని కష్టా లు ఎదురైనా ఏమాత్రం ఆత్మ విశ్వాసం కోల్పోకుండా ధైర్యసాహసాలతో ముందుకు వెళ్లి విద్యను కొనసాగించాలని విద్యార్తులకు పిలుపునిచ్చారు. కార్య క్రమంలో మెడికల్‌హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ కుమార్, ప్రజా సంఘాల నాయకులు మల్లి కార్జున, శ్రీనివాసులు, మహేష్, సుభాష్, గురునాధం, ధరణీకుమార్, మల్లికా ర్జున, పురుషోత్తం, ఆనందక్ష్, రవీంద్ర, సురేంద్ర, పాఠశాల సిబ్బంది అంజలి దేవి, మాధవి, ప్రమీల, సుజాత,విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత మొదటి న్యాయశాఖమంత్రి అంబేద్కర్

పీలేరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః



వాల్మీకిపురం తెదేపా జాతీయ నేత, నియోజకవర్గ భాధ్యులు నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు చింతపర్తి గ్రామ సర్పంచి శేషాద్రిరెడ్డి అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ జయంతిని పురస్కరించుకని గ్రామంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పులి సత్యనారా యణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ మొట్ట మొదటి న్యాయాశాఖామంత్రి అన్నారు. అద్భుతమైన విశాలమైన రాజ్యాంగాన్ని తయారు చేశారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, రమణ, కాంత రాజుశెట్టి, స్టోర్ హరినాధ రెడ్డి, ద్వారకనాధరెడ్డి, ఎంపీటీసీ రమణ, అమరనాధరెడ్డి, సత్య నారాయణరెడ్డి, భాస్కర, రామాంజులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

కేవి.పల్లె ఏప్రిల్ 14ప్రభాతవార్తః



మండలంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతి, ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు జరిపి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మార్పీయస్ నాయకులు ముల్లంగి చంద్రయ్య అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటాన్ని చాందిని బండిలో ఊరేగింపుచేసి పూజలు జరిపారు. గర్నిమిట్ట నుంచి కేవి.పల్లె వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు ఊరేగింపుగా తీసుకుని వచ్చి అక్కడ విగ్రహానికి పాలాభిషేకం పూలమాలలు వేసి పూజలు జరిపారు ఈసందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అనగారిన వర్గాలు కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు సురేష్, మల్లికార్జున, ఆనందు, అశోక్, వెంకటరమణ, నాగరాజు, రెడ్డెయ్య హరి, వైకాపా మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జలశీనురెడ్డి, ఎంవి.పల్లె సర్పంచి రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

**ములకల చెరువు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపి దేశాన్ని కాపాడుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సీపీఐ, సీపీఎంల సంయు క్తంగా ఇచ్చిన పిలుపు మేరకు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, మోదీ, అమిత్‌షాల నాయకత్వంలో బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ కూటమి ప్రజల మధ్య మత విద్వేషాల చిచ్చు పెడుతున్నదని, ఆదాని, అంబానీ లాంటి సంపన్నులకు దేశ సంపదను అప్పనంగా దోచిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ, ఓడరేవుల్ని, అడవులను, భూములను, విద్యుత్తు ప్రాజెక్టులను, గనులను చివరకు మనకు అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు. చీకటి నుంచి బయట పడాలంటే ప్రజానీకమే ఉవ్వెత్తున కదిలి ఉద్యమించాలని వామ పక్షాలు చేస్తున్న కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. బీఎస్పీ నాయకులు ప్రసాద్, బాస్ నాయకులు మంత్రాల రమణ, వేమయ్య, రెడ్డప్ప పాల్గొని సంపూర్ణ మద్దతును తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కె.అంజనప్ప, పట్టణ కార్యదర్శి ఆనంద్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు హరి కుమార్, కోలాట బృందం నాయకులు పుత్తన్న, మల్లికార్జున, రామకృష్ణ, సీపీఐ మండల నాయకులు వేమనారాయణ, ఉత్తన్న, ఆదినారాయణ, కృష్ణప్ప, గణేష్, రామచంద్ర, సుమిత్ర,గాయత్రి,జయాకర్,భాస్కర పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళి అర్పించిన శ్రీనివాసరెడ్డి

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం ఆయన 132వ జయం తి కార్యక్రమంలో భాగంగా తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఘన ఇవాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చేసిన త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఓబులేసు, టీడీపీ యాదవ్ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్, ఎస్టీ సెల్ భాస్కర్, ఎంపీ సురేష్, రైతు కార్యదర్శి సీవీ శివారెడ్డి, మాసాపేట శివ, టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ కమిటటీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



కడప నగరం కొత్త బస్టాండు సెంటర్ లో ఉన్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణుప్రీతంరెడ్డి పూల మాలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెన్నపూస మధురెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర ఛైర్మన్ లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్, మహిళా విభాగం లావణ్య, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా కార్యదర్శి గంగాధర్, కమలా పురం నియోజకవర్గ ఓబులేసు, రాష్ట్ర బీసీ కోఆర్డి నేటర్ చేపల శ్రీనివాసులు, బీసీ విభాగం వేణుగోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు అంబేద్కర్

**వాల్మీకిపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ సమానత్వం కోసం తపన పడ్డ సామాజిక విప్లవకారుడని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అభివర్ణించారు. వాల్మీకిపురంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి కేశవరెడ్డి, ప్రముఖ వైద్యులు శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు అబ్దుల్ కలీమ్, మండల కన్వీనర్ నీళ్ల భాస్కర్, వైస్‌ఎంపీపీ కిరణ్‌కుమార్ దళిత సంఘాల నాయకులు ఎంసీవీ రమణ, రఘు, సుధాకర్, శివయ్య, వీరభద్రయ్య, రవి, రెడ్డెప్ప, సత్య, మదనమోహన్‌రెడ్డి, అక్బర్‌హుస్సేన్, బాబు, షాహిద్, చలపతి పాల్గొన్నారు.

## ప్రపంచ జ్ఞాని బీఆర్ అంబేద్కర్

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



ప్రపంచంలో అత్యంత విద్యావంతుడు, జ్ఞానశీలి, భారత స్వాతంత్ర్య సమర యోధుడు భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు కొనియాడారు. ఈ సందర్భంగా శుక్రవా రం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదానం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడు కలు కొత్త బస్టాండు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక వినోద్‌కుమార్, రాయలసీమ అధ్యక్షులు పెండ్లికట్ల సాగర్, వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెండ్లికట్ల దేవదాస్, రాష్ట్ర అధ్యక్షులు రామాజి ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళి అర్పించిన అమీర్‌బాబు

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



అంబేద్కర్ 132వ జయంతి సంద ర్భంగా శుక్రవారం తెదేపా నాయకుడు వి.ఎస్.అమీర్‌బాబు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన గొప్పదనాన్ని, ఆయన పోరాట పటిమను వివరించారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఏఎల్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జీ మోడల్ పరీక్ష

**కడప లీగల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

బార్ అసోసియేషన్ కడప మరియు అఖిల భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా జూనియర్ సివిల్ జడ్జీ మోడల్ పరీక్షను ఈనెల 15వ తేదీ కడప జిల్లా కోర్టు కాంప్లెక్సు బార్ అసోసియేషన్ హాలు నందు నిర్వహించనున్నామని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రాఘవరెడ్డి, భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.సుబ్రమణ్యంలు తెలిపారు. కావునా న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పక హాజరు కావాలని కోరుతున్నామన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా తమ పేర్లను 9440210558 నంబరును సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) నాయకులు ఎల్.నాగసుబ్బారెడ్డి, జీవీ మారుతిరెడ్డి, ఏవీ శివరామ్, న్యాయవాదులు రాజగోపాల్‌రెడ్డి, ఐ.రాజా తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

**జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



ప్రపంచ మేధావి హక్కుల స్ఫూర్తి ప్రదాత నవభారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సందర్భం గా సమతా దళిత యునైటెడ్ కమిటీ మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో జమ్మలమడుగులోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో స్టేట్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మంగ దొడ్డి సింగరయ్య, గ్రూప్-1 రిటైర్డ్ ఆఫీసర్ నాగస్వరం నరసింహం, బీసీ సంఘం నేత చంద్రమౌళి, సమతా దళిత్ యునైటెడ్ కమిటీ నాయకులు చిన్న గురప్ప, సంతోష్, బడెం సుందర్‌రాజు, ఎంఎస్పీ నాయకులు చిన్నయ్య, నరసింహులు, పుల్లన్న, నాగన్న, దస్తగిరి, సుబ్బయ్య, ఓబులేసు, ఎంఈఎఫ్ నాయకులు, సీపీఐ నాయకులు, సీపీఎం నాయకులు, సమ సమాజ సమితి నాయకులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మాల మహానాడు నాయకులు, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు కొండా భాస్కర్, ప్రధాన కార్యదర్శి పార్థసారధి, గౌరవ సభ్యులు డా.ఎం.ఎల్. నారాయణరెడ్డి, మానవతావాదుల సంఘం అధ్యక్షులు విజయ్‌కుమార్, సంతోష్, డీవైఎఫ్ఐ నాయకులు శివకుమార్, ఎల్ఐసీ యూనియన్ నాయకులు శ్రీధర్, ఆర్టీసీ యూనియన్ నాయకులు గురుస్వామి, చంద్ర పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయులు డా.బీఆర్ అంబేద్కర్

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**




డా.బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ రాకేష్ కశ్యపు అన్నారు. శుక్రవారం కడప ఏపీజీబీలో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మరియాపురంలోని ఏపీ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి సీలింగ్ ఫ్యాన్లు వితరణగా అందించారు. జడ్పీ ఎదుట ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో పేదలకు అల్మారాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ నవభారతనిర్మాణంలో డా.బీఆర్ అంబే ద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. తన మేధస్సుతో భారత జాతి నిర్మాణానికి మూర్గదర్శనం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీజీబీ జనరల్ మేనేజర్లు ఏపీరావు, ఎం.జగదీవ్వర్‌రావు, పీఆర్ పడిగి, గిరి, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ సురేష్, మేనేజర్ చరణ్, వార్డెన్ మంజుల, బ్యాంక్‌అధికారులు, సిబ్బంది, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్

**– రాష్ట్ర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు పెండ్లికట్ల సాగర్**

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికే ఆదర్శప్రాయులని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు పెండ్లికట్ల సాగర్ అన్నారు. శుక్రవారం మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు సాగర్ ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కడప ఆర్టీసీ బస్టాండు వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో డా.బీఆర్ అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ త్యాగానికి, కృషికి, పట్టుదలకు, నిజాయితీకి నిబద్ధతకు చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షా దక్షతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రామా జి ఇమానియేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా కార్యదర్శి సూరిబాబు, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శనీయుడు అంబేద్కర్

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**





ప్రపంచానికే ఆదర్శనీయమైన భారత రాజ్యాంగాన్ని డా.బీఆర్ అంబేద్కర్ రచిం చారని ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ అన్నారు. డా.బీఆర్ అంబే ద్కర్ జయంతి సందర్భంగా ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏపీ షెడ్యూల్ క్యాస్ట్ ఇతర బహుజన ఎంప్లాయిస్, విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కడప స్టేట్ గెస్ట్‌హౌస్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు జై భీమ్ ర్యాలీ 300 మందితో నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. రమణ, జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్, జనరల్ సెక్రటరీ అనిల్‌కుమార్, రాజ శేఖర్, అసోసియేట్ ప్రెసిడెంట్ బాబు, మోజెస్, డా.విజయకుమార్, డా.రవి కుమార్, డీఈఈ వేణుగోపాల్, ఆర్ఐ కనకరాజు, సీవీ రమణ, గరుడయ్య, రామమూర్తి నాయక్, డా.శివ నాయక్, ఆర్.సుబ్బరాయుడు, ప్రొఫెసర్ దాము, దాదాపు 300 మంది ర్యాలీలో పాల్గొన్నారు.

## ముద్దనూరులో అంబేద్కర్ జయంతి

**ముద్దనూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



ముద్దనూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం జరిగింది. ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ దిక్సూచి డా.బీఆర్ అంబేద్కర్

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



భారతదేశ అభివృద్ధి అంబేద్కర్‌తోనే ముడిపడిందని ఆయన లేకుంటే భారతదేశం నేటికి కూడా చీకటిలోనే ఉండేదని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ అపర మేధావి భారతదేశ రాజ్యాంగ సృష్టికర్త డా.బీఆర్ అంబేద్కర్ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి గజ మాలతో సత్కరించి నివాళులు అర్పించారు. అనంతరం దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో పానకం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి మగ్బుల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, తస్లీం, నాయ కులు రవి, ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, డీహెచ్‌జీపీఎస్ నాయకులు రాజు, వెంకటేష్, అజయ్, సిద్దు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం మండలంలో నిర్వహించడం జరుగుతుందని పెండ్లిమర్రి ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తెలిపారు. కార్యక్రమాన్ని మధ్యాహ్నం నుంచి మొదలు పెట్టడం జరుగుతుందని సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మండల లెవెల్ అధికారులు హాజరై కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## డా.బీఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

**తంబళ్లపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో డా.బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం క్రాస్ రోడ్డులో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి పూజలు నిర్వహించి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ గొప్పదనాన్ని వివరించారు. ఆయన రచించిన రాజ్యాంగం నేడు అందరికి స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. ఈ సందర్భంగా భారీ కేక్ కత్తిరించి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వేట మల్లికార్జున, భాస్కర్, నాగ మల్లయ్య, రమణ, మారప్ప, మల్లన్న, పెద్దమండెం నాయకులు వెంకటప్ప, జయమ్మ, ఒసేయ్‌రాములమ్మ, ఆంజనేయులు, బాస్ నాయకులు గోపీ, సుధా కర్, ఎద్దుల వారిపల్లి రాజన్న, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేంద్ర, పోలీసు హెడ్ కానిస్టేబుల్ శంకర్ గోపాల్, ఎమ్మార్పీఎస్, బాస్ నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

**జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ బారతీయ న్యాయవాదిగా, ఆర్థికవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త అని అంబేద్కర్ గొప్పదనాన్ని వివరించారు. అనంతరం పాత బస్టాండులో ఎల్ఎంసీ స్కూలు నందు మాల మహానాడు, తెదేపా ఎస్సీ సెల్, ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవంలో పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, గ్రామ, వార్డు, కార్యకర్తలు, సభ్యులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు

**తంబళ్లపల్లె, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

దేశానికి రాజ్యాంగాన్ని ప్రసాదించిన డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని టీడీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం రాజ్యాంగంలో వారికి కొన్ని హక్కులను పొందుపరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయశంకర్ యాదవ్, అంతరంగిక సలహాదారుడు నాగార్జున, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, గంగుల్‌రెడ్డి, కాలా నారాయణ, నరసింహులు, మ్యాజికల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌టీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**




భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ఏపీ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, అజయ్‌కుమార్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో స్థానిక జమ్మలమడుగు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 132వ జయంతి వేడుకలలో భాగంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు జమ్మలమడుగు పట్టణంలోని గాయత్రి వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, సుబ్బరాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకట సుబ్బయ్య, ఎస్టీఎఫ్ నాయకులు లక్ష్మీ చౌడయ్య, మునిశేఖర్, హుసేన్ పీరా, రాఘవ, వెంకటేశ్వర్లు, వెంకటేష్, సుబ్బయ్య పాల్గొన్నారు.

## భారతరత్న అంబేద్కర్ 132వ జయంతి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



భారతరత్న బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం సమతా దళిత యునైటెడ్ కమిటీ ప్రధాన కార్యదర్శి పిచ్చుక బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పాత బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే డా.మూలే సుధీర్ రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి, చంద్ర మౌళి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు పుష్పాలంకరణ

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బాల ఓబయ్య, మహిళా నాయకురాలు విజయలు అంబేద్కర్ విగ్రహానికి పుష్పాలంకరణ చేసి నివాళులు అర్పించారు. ఎల్లటూరు నుంచి దాదాపు 300 మంది ప్రజలు ఈ వేడుకలు ర్యాలీగా హాజరై పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైవీయూ ప్రొఫెసర్ దామోదర్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో జిల్లా పరిసత్ వైస్‌ఛైర్మన బాలయ్య, ఎస్సై రాజ రాజేశ్వర్‌రెడ్డి, ఎంఈవో సుజాత, సుబ్బరాయుడు, గంగాధర్, రాజు ఉన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



లోక సమస్త హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రిపరేషన్ సంస్థ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు సంస్థ వైస్ చైర్మన్ పామిడి వీరయ్య యాదవ్ జాయింట్ సెక్రటరీ కె రాము వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి కడప జిల్లా సెక్రెటరీ ఉదయభాస్కర్ మహిళా విభాగ జనరల్ సెక్రెటరీ బి సుధామణి పట్టణ జనరల్ సెక్రెటరీ బి వెంకట యాదవ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

## పీడిత వర్గాల కాంతిరేఖ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**జైభీమ్ భారత్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్**

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత పీడిత వర్గాల క్రాంతి రేఖ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పండ్ల రమేష్ కొనియాడారు శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా స్థానిక జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దేశంలో కుల నిర్మూలన ఓటు హక్కు సమాన హక్కు కల్పించిన మహా నేత అంబేద్కర్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు కురాకు ఓబులేసు పవన్ వెంకటసుబ్బయ్య శ్రీనివాసులు శాంత కుమార్ రఘు రవి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయండి

**టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీన్‌కుమార్‌రెడ్డి హితవు**

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యవస్థల మానవుల విధివిధా నాలు హక్కులను పొందుపరుస్త రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాష్ట్రంలో వైసిపి అధికారం అడ్డం పెట్టుకొని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందని ఇకనైనా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి హితవు పలికారు శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి శ్రేణులతో కలిసి ఆయన పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో వ్యవస్థల మానవుల హక్కులను విధులను పొందుపరుస్తూ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప సంఘసంస్కర్త, భావితరాలకు ఆదర్శంగా బాబా సాహెబ్ అంబేద్క ర్ నిలిచారని అని కొని యాడారు. వైసీపీ ప్రభుత్వం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడా లని వైసిపి నాయకులకు ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపూతుల నాగరాజు టిడిపి మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్ టిడిపి నాయకులు సానా విజయభాస్కర్ రెడ్డి శ్రీనివాస యాదవ్ ఆవుల దస్తగిరి రాజేష్ నాయుడు టంగుటూరు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

## ఎండల నుంచి రక్షణ..

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**




వేసవి కాలం సందర్భంగా ఎండల నుంచి రక్షణ కోసం ప్రొద్దుటూరు ట్రాఫిక్ ఎపోలీసు స్టేషన్ నందు ట్రాఫిక్ డ్యూటీలు చేస్తున్న సిబ్బంది అందరికీ తెల్ల టోపీలు, గొడుగు, కళ్ల అద్దాలు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఇందుకు సహకరించిన దాతలు డా.స్వరూప్ కుమార్‌రెడ్డి, చంద్ర కాఫీ ఏజెన్సీ యజమాని జొన్నలగడ్డ పవన్‌కుమార్, స్టార్ గోల్డ్ కవరింగ్ షాప్ యజమాని సయ్యద్‌కు ప్రొద్దుటూరు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ సీఐ ఎం.యుగంధర్ కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప స్వామి దర్శించుకున్న భక్తులు

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రిలో వెలసిన అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా భక్తులకు ధర్మకర్త రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి పూజలు నిర్వహించారు. భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, సర్పంచ్ నాగమల్లారెడ్డి, భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కమలాపురం పంచాయతీలో ఏంజరుగుతోంది?

**కమలాపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**




కమలాపురం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో 20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల రాజీనామా ఆమోదించిన తీరు, నిర్ణయంపై ఎవరి మాట వారిదే. ఏది నిజం! ఏది అపద్దం! నిజానిజాలు తేలేతెన్నడు. ఒక పక్క నీలం ప్రమీల మీడియా సమక్షంలో నగర పంచాయతీ అధికారులకు నేను రాజీనామా చేయనే లేదంటూ న్యాయ పోరాటం చేస్తామంటూ ఉంటే వైసీపీ నాయకులు మాత్రం తెదేపా నాయకుల బెదిరింపులకు భయపడి రహస్యంగా రాజీనామా లేఖ సమర్పించి టేబుల్ అజెండాలో ఆమోదం తెలపగానే విషయం తెలియని తెదేపా నాయకులు అవాక్కయి రాజీనామా విషయంపై నీలం ప్రమీల ఆమె భర్త నీలం నరేంద్రలను నిలదీయడంతో వారు వారికి భయపడి మాట మారుస్తున్నారు తప్ప ఇందులో మేము సంతకం ఫోర్జరీ చేశామనేది అవాస్తవమని మున్సిపల్ ఛైర్మన్ మార్పురిమేరీ ఆమె భర్త మాజీ జడ్పీటీసీ మస్తానయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఛైర్మన్ మార్పురి మేరీ మాట్లాడుతూ నీలం ప్రమీల స్వయంగా సంతకం చేసి ఇచ్చిన రాజీనామాను తాను చేయలేదని చెప్పడం సిగ్గుచేటని మీరు నిజంగా రాజీనామా చేయకపోతే మీకు అజెండా పంపినప్పుడు మీరు మేము రాజజీనామా చేశాం మీటింగ్‌కు రామని మీరు అజెండా కూడా తీసుకోలేదని గుర్తు చేశారు. మీ ఇష్టదైవంపై మీ దంపతులిద్దరూ ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. మీ రాజకీయ లబ్ధి కోసం ఈ విషయాన్ని రోజు రోజుకూ సాగదీస్తూ మాట్లాడడం చాలా హేయమైన చర్యగా ఆమె అభివర్ణించారు. మాజీ జడ్పీటీసీ మస్తాన్ మాట్లాడుతూ మీకు రాజకీయ భిక్ష పెట్టిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిపై అనవసర అభాండాలు వేయడం దుర్మార్గమని ఎమ్మెల్యేని రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తున్నారు తప్ప మీరు మీ నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేస్తానని చెప్పింది మీరే. మీ నైతికతకు కట్టుబడి రాజీనామా చేసింది మీరే. ప్రతిపక్షపార్టీ బెదిరింపులకు భయపడి రాజీనామా చేయలేదని బుకాయించడం మీకు మంచి పద్ధతి కాదని, ఇప్పటికైనా ఈ విషయంపై సందిగ్ధతకు తెర దించాలని హితవు పలికారు.

## అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త

**జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దార్శనికుడు భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని జమ్మలమడుగులోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ మోదీ ప్రధాని అయిన తరువాత పంచ తీర్థాల పేరుతో ఆయన జన్మస్థలం చదువుకున్న ప్రాం తం శిక్షా భూమి, బౌద్ధమతం స్వీకరించిన దీక్షా భూమి, ఆయన మరణించిన స్థలం మహాపరినివారణ్ భూమి, నినాదం చేసిన స్థలం చైతన్య భూమి అని పేర్లు పెట్టారని తెలిపారు. అంబేద్కర్ సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధంగా జగన్ ప్రవర్తిస్తున్నారని ముఖ్యంగా ఎస్సీ కులాల వారికి సంబంధించి దాదాపు 25 పైచిలుకు పథకాలు రద్దు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారపురెడ్డి మోహన్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కొండయ్య, కుందవరం పుష్పరాజు, చెవిటి బాలస్వామి, మెరుగు చిన్నన్న, ఒరుగంటి పెద్దద్దలయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన కెఎస్ఆర్ ట్రోఫి 2కె 23




కడప, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 7-14 వ తేదీ వరకు ఉత్సాహంగా సాగిన ఈ ట్రోఫీలో వివిధ క్రీడలలో ఎంపికైన విజేతల కార్యక్రమాన్ని నేడు ఘనంగా నిర్వహించారు. ట్రోఫీ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యూత్ వింగ్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ సాప్ చైర్మన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత, భావితరాలకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 వ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది నిరు పేద విద్యార్థులకు విద్య, ఉపాధి కల్పించారని, ఈ కళాశాల అని, అలాగే ఈ కళాశాల మాజీ అధిపతి కీర్తిశేషులు కందుల శివానంద రెడ్డి గారికి క్రీడలు అంటే అమితమైన ఆసక్తి అని వారికి గుర్తింపుగా ఈ ట్రోఫీ ఒక చిరస్మరణీయ ఘట్టమని, సంతోషం వ్యక్తం చేస్తూ, కళాశాల క్రీడల విషయంపై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.ఈ ట్రోఫీలో పురుషుల విభాగంలో బాస్కెట్బాల్(13) వాలీబాల్ (18) హ్యాండ్ బాల్ (13) కబాడీ (21) క్రికెట్ (23) వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి పాల్గొన్నాయని, మహిళల విభాగం నుండి వాలీబాల్ (5) హ్యాండ్ బాల్ (10) కబాడీ (11) త్రో బాల్ (14) చెస్ (8) టెన్నికాయిట్ (15) టీములు పాల్గొన్నాయని, పురుషుల విభాగంలో క్రికెట్ కెఎస్ఆర్ఎమ్ (కడప) జట్టు ఎస్‌విసిఇ (తిరుపతి) జట్టు పై తలపడగా ఎస్‌విసిఇ విజయం సాధించారు, వాలీబాల్ లో కె ఎస్ ఆర్ ఎం పై మిట్స్ కాలేజ్ గెలుపొందారని , హ్యాండ్ బాల్ ఆర్జిఎం పై కె ఎస్ ఆర్ ఎం గెలుపొందారని, బాస్కెట్బాల్ కె ఎస్ ఆర్ ఎం పై మిట్స్ గెలుపొందాలని బాల్ బ్యాడ్మింటన్ కేఎస్ఆర్ఎంపై ఎన్బికెఆర్ గెలుపొందారని, కబాడీ ఎన్బికెఆర్ పై కె ఎస్ ఆర్ ఎం గెలుపొందారని, మహిళల విభాగంలో త్రోబాల్ కె ఎస్ ఆర్ ఎమ్ పై మిట్స్ గెలుపొందారని, హ్యాండ్ బాల్ కె ఎస్ ఆర్ ఎం పై మీట్స్ గెలుపొందారని, వాలీబాల్ కేఎస్ఆర్ఎం పై మీట్స్ గెలుపొందారని, కబాడీ కె ఎస్ ఆర్ ఎం పై ఎస్ వి సి ఈ(తిరుపతి) గెలుపొందారని, టెన్నికాయిట్ మోహన్ బాబు యూనివర్సిటీ పై మీట్స్ గెలుపొందని, చెస్ కె ఎస్ ఆర్ ఎం పై ఎస్ఆర్ఈసి గెలుపొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ శ్రీ కందుల మదన్ మోహన్ రెడ్డి , కరస్పాండెంట్ సెక్రటరీ ట్రెజరీ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) , ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కే ఎల్ ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ శ్రీమతి ఎం.వి రత్నమ్మ , అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్, వివిధ శాఖల అధిపతులు కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి నారాయణ, వంశీ నాయక్, గంగాదేవి, స్పోర్ట్స్ విభాగ సిబ్బంది, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి

బద్వేలు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా॥ మీనాక్షి రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలని, 1వ తారీఖు లోపు పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, హెల్త్ కార్డులు కార్పోరేట్ వైద్యశాలల్లో అనుమతి ఇచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ దళితులకే కాకుండా యావత్తు భారత దేశ ప్రజలకు మార్గ దర్శకం అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలలో ప్రథమంగా ఉందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో పయనించి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలనారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, అసోషియేషన్ ప్రెసిడెంట్ పుల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు అనంతరావు, ప్రసాద్, రామసుబ్బారెడ్డి, యల్లారెడ్డి, లక్ష్మీరెడ్డి, చెన్నరాయుడు, సుబ్బరాయుడు, శ్రీరాములు తదితరులు

## మార్చి నెలలో పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి భరోసా

### కోట్లాది రూపాయలు వెచ్చించిన ఆసుపత్రి పనులు

### చివరిదశ : రూపానందరెడ్డి

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 14

ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలో నూతనంగా కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం చివరిదశకు వచ్చిందని, మేనెలలో అందరికి అందుబాటులో ఉండేవిధంగా ప్రారంభానికి సిద్ధం చేస్తున్నామని ప్రముఖ వైసిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనులను పర్యవేక్షించి పనులు వేగవంతం చేసి మే నెలలో ప్రారంభానికి ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిరుపేదలకు చక్కటి ఆరోగ్యాన్ని కల్పించేందుకు ఈ ఆసుపత్రి నిర్మాణం చేశామని అన్నారు. నిర్మాణంలో రాజీలేకుండా సొంత నియోజకవర్గంలో అద్భుతంగా ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. వచ్చే నెలలో ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేసి అందరికి అందుబాటులో ఉండేవిధంగా ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉంటుందని రూపానందరెడ్డి పేర్కొన్నారు.

## నేడు రాజంపేటలో మెగా జాబ్‌మేళా

# ఎంపి, కలెక్టర్ రాక

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. సుమారు 100 కంపెనీలు నిరుద్యోగులకు ఉపాది కల్పించేందుకు ఈ జాబ్‌మేళాలలో పాల్గొనున్నాయి. పెద్దఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలు సంయుక్తంగా కృషి చేసి ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేశారు. జాబ్‌మేళాకు రానున్న వేలాది మంది విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అధినేత చొప్పా గంగిరెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను శనివారం పర్యవేక్షించారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించి ఎఐటిఎస్ అధినేత గంగిరెడ్డితో మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్దఎత్తున తరలివచ్చే నిరుద్యోగులకు భోజన ఏర్పాట్లను స్వయంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, రైల్వేకోడూరు, రాయచోటి ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డిలు కూడా హాజరు కానున్నారు.

# జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాలు అరికట్టగలం

### - అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎంవిఐ

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14 నుండి 20వ తారీఖు వరకు పలు బహిరంగ ప్రదేశాలలో, అపార్ట్‌మెంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసి బస్టాండ్, విద్యా సంస్థలతో పాటు పలు ప్రాంతాలలో అగ్నిమాపక వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అగ్నిమాపక కేంద్రం ఇన్‌ఛార్జ్ ఎస్ఐ కె.వెంకట సుబ్బయ్య అన్నారు. శుక్రవారం అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంవిఐ శేఖర్‌రావు చేతుల మీదుగా అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ప్రమాదాలను ఎలా అరికట్టాలనే అంశంపై పలు రకాల పరికరాల ద్వారా వివరించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంవిఐ శేఖర్‌రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాల ద్వారా అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలందరికీ వివరించడం వలన అగ్ని ప్రమాదాలను చాలా వరకు అరికట్టగలిగామన్నారు. అన్ని శాఖలలో కంటే అగ్నిమాపక సిబ్బంది విధి నిర్వహణ చాలా కష్టతరంగా ఉంటుందన్నారు. మన కుటుంబంలో అగ్ని ప్రమాదం జరిగినా మనం మన సామాగ్రిని కాపాడుకోవడంలో కూడా వెనుకడుగు వేస్తామని, అయితే ఎక్కడ ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరిగినా వారి ప్రాణాలు సైతం పణంగా పెట్టి అగ్ని ప్రమాదాలను నివారించడంలో వారి సేవలు అభినందనీయం అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ఎంతో మంది అమరులైన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయన్నారు. ప్రజలందరు కూడా ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు వెంటనే 101 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, వెంటనే ప్రమాదాలను అరికట్టే విధంగా అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాలలో అమరులైన పలువురికి వారు నివాళుల్పించారు. అనంతరం ప్రదీప్ స్కూల్ కరస్పాండెంట్ అగస్టిన్ బాబు, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలందరు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు అగ్నిమాపక సిబ్బంది ఎంతగానో సేవలందిస్తున్నారని, వారి సేవలను తాము అభినందిస్తున్నామన్నారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం ఇన్‌ఛార్జ్ అధికారి కె.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తారీఖు వరకు పలు బహిరంగ ప్రదేశాలలో తమ సిబ్బంది ద్వారా పలు రకాల విన్యాసాల ద్వారా అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 1914 సంవత్సరం ఏప్రిల్ 14న బొంబాయి ఓడరేవులో ఆయుధాలు, గన్ పౌడర్ కలిగిన ఫోర్ట్ స్ట్రైకింగ్ అనే నౌకలో అగ్ని ప్రమాదం సంభవించి పేలిపోయి హార్బర్‌లో ఉన్న అనేక నౌకలకు, ఇతర బిల్డింగ్‌లకు అగ్ని ప్రమాదం సంభవించిందని, ఆ ప్రమాదంలో 336 మంది ప్రజలతో పాటు 66 మంది అగ్నిమాపక సిబ్బంది అమరులయ్యారన్నారు. 87 మంది అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారని, వారి సంస్మరణార్థం మరియు ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అనంతరం పలువురు విద్యార్థులకు, ప్రజలకు అగ్ని ప్రమాదాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్‌లు నారాయణ రెడ్డి, రాజేంద్ర కుమార్, డిఓపి సిద్ధయ్య, ఎఫ్ఎం గురవయ్య, మల్లిఖార్జున రెడ్డి, నాయక్, జిలాని, పుల్లయ్య, బాలయ్యతో పాటు బోర్‌వెల్ అచ్చుకాల రాజశేఖర్, మెడికల్ స్టోర్ రామమోహన్‌తో పాటు స్థానిక విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎంవిఐ రాజశేఖర్.

## రాజంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 14

ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని జాతీయ రహదారి పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పూలతో అలంకరించారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మన్నూరు అరుంధతివాడలో బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి సాయిలోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సహపంక్తి భోజనంలో వారు పాల్గొన్నారు. మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటం ర్యాలీలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జ చెంగల్‌రాయుడు తదితర నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాలమహానాడు, అంబేద్కర్ సేవా సంఘం, ఎంఆర్‌పిఎస్ నేతలు లింగం సంజీవ్, వెలగచర్ల శివయ్యమాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖప్రజ్ఞశాలి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

### 132వ జయంతి వేడుకల్లో పలువురు నేతలు

చిట్వేలి, ఏప్రిల్ 14

ప్రభాతవార్త



అక్షర జ్ఞానంతోనే అంధకారాన్ని జయించి అధికారం పొందడం సాధ్యమవుతుందన్న సత్యాన్ని నమ్మి అనేక అవాంతరాలు ఎదురైనప్పటికి వాటన్నింటిని సవాల్‌గా స్వీకరించి రాజకీయవేత్తగా, ఆర్థికవేత్తగా, సంఘసంస్కర్తగా కులవివక్షను రూపుమాపేందుకై చీకటిలో వెలుగుగా జన్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను చిట్వేలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున పూలమాలలు వేసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సమాజంలోని అందరికి సమన్యాయంగా హక్కులు కల్పించడంలో అంబేద్కర్ ఆలోచన ఘనమైనదని, పుడమితల్లి ఉన్నంతవరకు అతని జీవితం అజారామం అని, తాను మనందరికి మార్గదర్శకుడని తహశిల్దారు మురళీకృష్ణ, నాయకులు పంతగాని నరసింహప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గుంటి ప్రసాద్, పాటూరి శ్రీనివాసులరెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, ఆకేపాటి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు తదితరులు పేర్కొన్నారు. ఎన్‌సిసి అధికారి రాజశేఖర్, మండల ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, పిఇటి డేవిడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటంతో దళిత సంఘాల నాయకులు పందికాళ్ల మణి, పెంచలయ్య, మందా నాగేశ్వర, ఆంధ్రయ్య తదితరులు సాయంత్రం చిట్వేలి గ్రామ పురవీధుల్లో అంబేద్కర్ చిత్రపటానికి ఊరేగింపు చేస్తూ చెక్కభజన కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో నాయకులు లారీ సుబ్బరాయు డు, నాయిని బాలాజి, నాగిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మండలవ్యాప్తంగా దళిత సంఘాల నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషన్ అందజేసిన లయన్స్‌క్లబ్ గవర్నర్

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



లయన్స్‌క్లబ్ 324-డి గవర్నర్ రామచంద్రప్రకాష్‌గుప్తా శుక్రవారం మహిళకు కుట్టుమిషన్‌ను అందజేశారు. రాజంపేట లయన్స్‌క్లబ్ జిల్లా ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు సహకారంతో ఈ కుట్టుమిషన్‌ను గవర్నర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సేవాభావంతో సభ్యులు పనిచేయాలన్నారు. ప్రజలు క్లబ్ పరిధిలో చేతనైన మేర సేవలను అందించాలని కోరారు. అలాగే లయన్స్‌క్లబ్ కార్యదర్శి గ్రంధే రవికుమార్ సహకారంతో అన్నదానాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు సహకారంతో ఆర్ఎస్ రోడ్డులో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఛైర్మన్ ఎస్.అబ్దుల్లా, రాజంపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యంరాజు, సెక్రటరి రవికుమార్, కె.శరత్‌కుమార్‌రాజు, ఎల్ఐసి వెంకటసుబ్బయ్య, ఎంఎస్ రామకృష్ణనాయుడు, నాసరుద్దీన్, ఎన్.శంకర్‌నాయుడు, నాగేశ్వర్‌చౌదరి, డాక్టర్ బాలరాజు, డాక్టర్ నవీన్, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

నందలూరు, ఏప్రిల్ 14

ప్రభాతవార్త



నందలూరు మండలంలోని స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద సమతాసైనికదళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దాదాపు అన్ని కులాలకు, మతాలకు చెందినవారికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఒక ప్రతీక. ప్రతిఒక్కరికి సమానహక్కులు కల్పించడం జరిగిందని అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపి బడుగు బలహీన వర్గాల వారికి స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతత్వం కలిగించినటువంటి గొప్ప మహణీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనయాడారు. ఈ కార్యక్రమంలో సమతా సైనికదళ్ మండల అధ్యక్షులు చల్లా సురేంద్ర, ప్రజాపక్షం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుడెల ప్రభాకర్, రైల్వేమెడికల్ ఆఫీసర్ జయభాస్కర్‌రావు, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు, ఆర్‌టిసి రీజనల్ మాజీ ఛైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, నందలూరు ఉపసర ్పంచ్ యిబ్బు, టిడిపి నాయకులు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, చామంచి పెంచలయ్య, ప్రవీణ్, సురేష్, మోడపోతల రాము, లాయర్లు షేక్ మహ్మద్, ఆనంద్‌కుమార్, అనుదీప్, సభ్యులు ప్రవీన్, జయసింహ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రలో బొక్కసం సునీల్

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీకి చెందిన రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్ సంఘీభావం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నారా లోకేష్ పాదయాత్ర 900 కిలోమీటర్లకు డోన్ నియోజకవర్గానికి చేరిందని, పాదయాత్రకు చక్కటి స్పందన ఉందని ప్రతి నియోజకవర్గంలో నారా లోకేష్‌కు పూలవర్షం కురిపిస్తున్నారని బొక్కసం సునీల్ పేర్కొన్నారు.

# డా॥ బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

### బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు - ఎమ్మెల్యే డా॥ సుధ



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు రోడ్‌లోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, రత్నం ఇయం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం, సంఘమిత్ర సంస్థ అధ్యక్షులు సొద్దల పెంచలయ్యతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధతో పాటు పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన మహానుబావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతి భారతీయ పౌరునికి సమన్యాయం, సమానత్వాన్ని కల్పించి పౌర స్వేచ్ఛ, మత స్వాతంత్ర్యం, అస్పృశ్యత రద్దు, రిజర్వేషన్లు, వివక్షలపై నిషేధం కల్పించి ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించేటట్లు చేసిన మహనీయుడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అని, అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో పయనించాలని వారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, అర్బన్ సీఐ వెంకటేశ్వర్లుతో పాటు రిటైర్డ్ ఎంప్లాయ్ సింగమల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, బిజ్జం రమణ, సంఘ సేవకులు పిడతల రవి కుమార్, గానుగపెంట రమేష్ బాబు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ చింతలచెరువు నారాయణ, మురళి, ఓ.ఎస్.వి.ప్రసాద్, రత్నం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, కౌన్సిలర్ హసాన్, దళిత నాయకులు పిచ్చయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

**డిబిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి :**

దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిపోగు చిన్నయ్య, నాగిపోగు పెద్ద ఓబయ్య, రమణయ్యతో పాటు పలువురి ఆధ్వర్యంలో డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన మహానుబావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, బడుగులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

## ఘనంగా డా॥ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

కాశినాయన, ఏప్రిల్ 14

ప్రభాతవార్త :



మండలంలోని మిద్దెల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రదాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన మహానుబావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అదే విధంగా మండలంలోని సచివాలయాలు మరియు ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠ్యాంశాలలో అంబేద్కర్ చరిత్రను చేర్చాలి

బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 14

ప్రభాతవార్త :



మండలంలోని అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులైన కలివెల రవి బాబు, హృదయనాథ్, జ్ఞానేశ్వర్‌రావు, సోమిరెడ్డిపల్లె నారాయణ, సునీల్ కుమార్, చంద్రశేఖర్, పీటర్, జగ్జీవన్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలి నుండి అంబేద్కర్ ప్రతిమను విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి డిజేతో జేజేలు తెలుపుతూ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ముఖ్య అతిధులుగా మండల తహసీల్దారు కిషోర్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, ఏఎస్ఐ నరసింహ మూర్తి, సర్పంచ్ రామయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేట్ చేశారు. ఈ సందర్భంగా కలివెల రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యపు దశలోనే అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకునే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, జగదీష్, గంగయ్య, నాగిపోగు హరి, ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14

ప్రభాతవార్త :



వార్డులోని ప్రజలతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులు యాదవ్

మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు గాండ్ల వీధి సచివాలయం నందు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం వార్డు ఇన్‌ఛార్జ్ రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, సచివాలయ కన్వీనర్లు శివ, వార్డు నాయకులు మేకల సుబ్బరాయుడు, సతీష్, ఓబుళాపురం ఓబులేసు, చిన్నబ్బి, సచివాలయం గృహ సారథులు, వాలంటీర్ల ఆధ్వర్యంలో గడప గడపకూ తిరిగి ప్రభుత్వ విధి విధానాలపై ప్రజలకు వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం వార్డు ఇన్‌ఛార్జ్ రామనబోయిన శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ వార్డులో ఏ ఇంటికి వెళ్ళినా ప్రజలు ప్రభుత్వ తీరుపై హర్షం వ్యక్తం చేస్తూ బ్రహ్మరథం పడుతున్నారని, గత ప్రభుత్వాల కంటే వైసీపీ ప్రభుత్వంలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజా అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీ పార్టీతోనే సాధ్యం అని, స్వచ్ఛందంగా వార్డులో ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనపై ప్రతి ఇంటి ముందు స్టిక్కర్లు అతికించుకొని ప్రభుత్వం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉత్సాహంగా మిస్డ్ కాల్ చేస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరో మారు అవకాశం కల్పించాలని వార్డు ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులు యాదవ్ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమ, ఇన్‌ఛార్జ్ అనిల్ కుమార్ రాజుతో పాటు సచివాలయ సిబ్బంది, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్

### - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్

బద్వేలు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



నవ భారత నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడుతూ పట్టణంలోని డా॥ బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన అపార మేధావి, విద్యావంతుడు, స్వతంత్ర దేశపు ప్రథమ న్యాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా దేశ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి భారతీయ పౌరునికి సమాన న్యాయం, సమానత్వాన్ని కలి ్పంచి పౌర స్వేచ్ఛలు, మత స్వాతంత్ర్యం, అస్పృశ్యత రద్దు, రిజర్వేషన్లు, వివక్షలపై నిషేధం కల్పించి ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించేటట్లు చేసిన మహనీయుడని, అంబేద్కర్ కేవలం దళిత నేతకాక 160 కోట్లకు పైగా ఉన్న సమస్త భారతదేశ ప్రజల అభిమాన నేత అని ప్రశంసించారు. నీవు నీ కోసం జీవిస్తే నీలోనే మిగిలిపోతావు, నీవు జనం కోసం జీవిస్తే జనంలో మిగిలిపోతావనే ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడు మహనీయుడవుతాడని నిరూపితం కాబడ్డ మహా మనిషి డా॥ బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. కాబట్టి నేటి సమాజంలోని వ్యక్తులు, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు.

## ప్రపంచ మేధావి భీమ్‌రావ్

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ దేశ చరిత్రలో అత్యున్నత మేధాసంపత్తి కలిగిన ఏకైక నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలోనే యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఇప్పటికే ఈ హోదాలన్ని అంబేద్కర్ స్ఫూర్తేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతిని సర్వతోముఖాభివృద్ధితో అన్ని ఏర్పాట్లు చేసి చక్కటి వాతావరణంలో ఆయన 132వ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నదని కొరముట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, పంజం సందీప్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, సుదర్శన్‌రాజు, సుబ్బరామరాజు, బుల్లెట్ శివ, పురుషోత్తం, అంజి, శంకర, దమ్ము రఘు, దాదాపు 15 కిలోల భారీ కేక్‌ను తెప్పించి విగ్రహం వద్దే అందరికి బుల్లెట్ శివ పంచిపెట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘననివాళులర్పించారు.